పర్యావరణ పరిరక్షణే లక్ష్యం


డి.పోచంపల్లిలో మొక్కలు నాటుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

దుండిగల్: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూపాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలంగౌడ్ పిలుపునిచ్చారు. దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి 10 వార్డులో స్థానిక కౌన్సిలర్ బొంగునూరి నవిత శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, కాంగ్రెస్ బి-బ్లాక్ అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాముగౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడు వెంకటేష్, సంజీవరెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు ఉమర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి ప్రత్యేక పూజలు


పూజలలో పాల్గొన్న శంభీపూర్ రాజు, కార్పొరేటర్లు

జగద్గిరిగుట్ట: ప్రజలందరిపై ఆ మల్లికార్జున స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పాలాల బస్తీలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా శుక్రవారం శంభీపూర్ రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాజుల రామారంలో అగ్నిప్రమాదం

సుభాష్‌నగర్: గాజులరామారంప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కూన వెంకటేష్ గౌడ్ నివాసంలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. షార్ట్‌సర్క్యూట్ సంభవించి ముందుగా ఇంటి పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు వ్యాపించాయి. అంతలోనే పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఇంటి పైఅంతస్తులోని హోమ్ థియేటర్ అగ్నికి ఆహుతైంది. స్థానికుల సమాచారం మేరకు జీడిమెట్ల ఫైర్ ఇంజన్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.


మంటలు ఆర్పుతున్న జీడిమెట్ల ఫైర్ స్టేషన్ సిబ్బంది

ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం


మరుగుదొడ్లను ప్రారంభిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

జీడిమెట్ల: ప్రభుత్వ పాఠశాలలో సొంత డబ్బులతో బాలబాలికలకు మరుగుదొడ్లను నిర్మించి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారంపూడి నాగిరెడ్డి, కళ్యాణి దంపతులను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్‌రెడ్డి అభినందించారు. 130 డివిజన్ సుభాష్‌నగర్‌లోని పీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో నాగిరెడ్డి దంపతులు రూ.6.5 లక్షలు వెచ్చించి మరుగుదొడ్లు నిర్మించారు. హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి అన్ని సౌకర్యాలు కల్పిస్తే పేదపిల్లలు మంచిగా చదువుకోగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో జీడిమెట్ల ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేష్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ నరసింహా, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ తులసి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్‌కుమార్, బిజిలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖానా సమస్యలపై వినతి


కార్పొరేటర్ రషీదాబేగంకు వినతిపత్రం అందజేస్తున్న బీసు వెంకటేశంగౌడ్ తదితరులు

చింతల్: భగత్‌సింగ్‌నగర్‌లోని బస్తీ దవాఖానాలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం మదర్ థెరిస్సా వికలాగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీసు వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ రషీదాబేగంకు వినతిపత్రం అందజేశారు. బస్తీ దవాఖానాకు వచ్చే రోగులకు కూర్చుకునేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దీంతో కార్పొరేటర్ స్పందిస్తూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో చిప్ప రమేష్, సాయి కిరణ్ గౌడ్, మడ్డి వెంకటేష్ గౌడ్, బస్తి నాయకులు తదితరులు ఉన్నారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట: కుటుంబ కలహాలతో కలత చెందినఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జగద్గిరిగుట్ట భూదేవి హిల్స్‌కు చెందిన సాగర్(32), చామంతి భార్యాభర్తలు. మూడేళ్ల క్రితం వివాహమైన వీరి దాంపత్య జీవితంలో మనస్పర్థలు రావడంతో నాలుగు నెలల క్రితం పరస్పరం పోలీసులకు ఫిర్యాదులు చేసుకున్నారు. అప్పటి నుంచి భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సాగర్ ఈ నెల 5న పురుగులు మందు సేవించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 6వ తేదీ రాత్రి మృతి చెందాడు. కోడలు, ఆమె కుటుంబసభ్యులు అక్రమ కేసులు పెడతామని వేధించడం వల్లే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని సాగర్ తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయాలు కిటకిట


శ్రీయోగ అన్నపూర్ణేశ్వరి ఆలయంలో కుంకుమార్చనల్లో మహిళలు


సూరారం ఉమామహేశ్వర ఆలయంలో నాగపంచమి పూజల్లో భక్తులు


వరలక్ష్మి వత్రంలో పాల్గొన్న భక్తులు


భక్తితో మొక్కుతున్న భక్తులు

నాగపంచమిని పురస్కరించుకుని అమ్మవార్ల ఆలయాలు కిటకిటలాడాయి. శుక్రవారం ఉదయం నుండి ఆయా ప్రాంతాల్లోని ఆలయాలకు భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగదేవత విగ్రహాలకు పాలాభిషేకాలు, పుట్టల్లో పాలు పోసి, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

– కుత్బుల్లాపూర్


నిజాంపేట్ ఆలయ ప్రాంగణంలో పుట్టలో పాలు పోస్తున్న నిజాంపేట్ నీలారెడ్డి


పుట్టలో పాలు పోసి మొక్కుతున్న మహిళ


అమ్మవారికి హారతి ఇస్తున్న మహిళలు..


చిత్తారమ్మను దర్శించుకుంటున్న భక్తులు..


బీరప్పనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు..


నాగదేవత ఆలయంలో పుట్టలో పాలుపోస్తున్న భక్తులు

గ్రీనరీ పెంచడమే లక్ష్యంగా..

జగద్గిరిగుట్ట: గ్రేటర్‌లో గ్రీనరీ పెంచడమే లక్ష్యంగా ఈ నెల 5వ తేదీన మొదలైన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యకమాలు శుక్రవారం ముగిశాయి. కూకట్‌పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి, మూసాపేట్, గాజులరామారం, కుత్బుల్లాపూర్, అల్వాల్ సర్కిల్స్‌లో 56 వేలకుపైగా మొక్కలను వివిధ కాలనీలలో ఇంటింటికీ తిరుగుగూ పంచగా, 4 వేల పైగా మొక్కలను నాటారు. జోన్ పరిధిలో ఈ నెల 05వ తేదీన 10,924, 06వ తేదీన 11,550, 07వ తేదీన 9,680, 08వ తేదీన 5,655, 09వ తేదీన 22,882 మొక్కలను పంచడం, నాటడం చేసారని యూబీడీ డిప్యూటీ డైరెక్టర్ పద్మనాభం సాక్షికి తెలిపారు.

బోనాల వేడుకలకు రండి..


నీలారెడ్డిని ఆహ్వానిస్తున్న బోనాల కమిటీ సభ్యులు, కార్పొరేటర్ కాసాని సుధాకర్

నిజాంపేట్: తెలంగాణ సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ నేతృత్వంలో బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు మేయర్‌ను కలిసి ఈ నెల 11న జరిగే బోనాల వేడుకల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.

నాలా బఫర్ జోన్‌లోని భవనం సీజ్

మూసాపేట: భరత్‌నగర్ కాలనీలో నాలా బఫర్ జోన్‌లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని శుక్రవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. అక్రమంగా నిర్మించిన భవనాలను సీజ్ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా ధ్వజస్తంభం వార్షికోత్సవం


శ్రీనడిగడ్డ నాగుల ఎల్లమ్మ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్, ఆలయ కమిటీ సభ్యులు

రంగారెడ్డినగర్: ఆలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో శ్రీనడిగడ్డ నాగుల ఎల్లమ్మ నూతన విగ్రహ, ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవం, భౌరంపేట్‌లోని శ్రీ భ్రమరాంబికమల్లికార్జున స్వామి(భౌరమ్మగుడి) ఆలయ ధ్వజస్తంభం మొదటి వార్షికోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

◆ రంగారెడ్డి నగర్ డివిజన్ చెన్నారెడ్డినగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ హాజరై పూజలు నిర్వహించారు. గిరినగర్‌లోని నాగదేవత ఆలయంలో జరిగిన అమ్మవారి కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, బీఆర్‌ఎస్ డివిజన్ల అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, నాయకులు ఫెరోజ్, కార్తీక్‌గౌడ్, అభయాంజనేయ దేవస్థానం కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం

కుత్బుల్లాపూర్: శ్రీ సాయి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ వార్డ్-1 నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా నారాయణనాయీ, అధ్యక్షుడిగా సాయినాయీ, ప్రధాన కార్యదర్శిగా రమేష్‌నాయీ, కోశాధికారిగా నరేష్‌నాయీ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ అధ్యక్షుడు గడిల వెంకటేష్‌నాయి ఆధ్వర్యంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు కె.ఎం.ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సెలూన్ దుకాణాల నిర్వాహణలో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.రవి నాయీ, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీను నాయీ, కె.వెంకటయ్య నాయీ, ఉపాధ్యక్షుడు ఎస్.పవన్ కుమార్ నాయీ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

మూసాపేట: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చివరి రోజు శుక్రవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. యూబీడీ ఇన్‌చార్జి సమతా ఆధ్వర్యంలో బాలాజీనగర్ డివిజన్‌లోని వార్డు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు, డీసీ రమేష్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్ అహ్మద్, ఎస్ఎఫ్ఏ చిరంజీవి, భాస్కర్‌రావు, ఆర్‌పీలు జగదేవి, ఉషారాణి, జోజమ్మ, శైలు, ఈశ్వరి పాల్గొన్నారు.

హాస్టళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి


హాస్టల్ నిర్వాహకులతో సమావేశమైన ఏసీపీ రాములు, సీఐ విజయవర్ధన్..

కుత్బుల్లాపూర్: హాస్టళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని పేట్‌బషీరాబాద్ ఏసీపీ రాములు అన్నారు. శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ విజయవర్ధన్ ఆధ్వర్యంలో పేట్‌బషీరాబాద్ పరిధిలోని హాస్టళ్ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. రాములు మాట్లాడుతూ హాస్టళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లో చేరే వారి పూర్తి వివరాలతోపాటు ఆధార్‌కార్డులను సేకరించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి హాస్టళ్లను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఏసీపీ స్పష్టం చేశారు.

సాంకేతిక పురోగతికి పరిశోధనలు దోహదం

– వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి కాలేజీలో ముగిసిన సదస్సు


వీఎన్‌ఆర్ వీజేఐఇటీ కళాశాలలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

నిజాంపేట్: బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (వీఎన్‌ఆర్ వీజేఐఇటీ) కళాశాలలో రెండు రోజుల పాటు జరిగిన అడ్వాన్సెస్ ఇన్ కంప్యూటింగ్ ఇంజనీరింగ్ అండ్ కమ్యూనికేషన్ సిస్టమ్స్అంతర్జాతీయ సదస్సుశుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి గ్రీస్‌లోని పిరెయాస్ యూనివర్సిటీ ఆచార్య జార్జ్ షిక్రిస్టస్, జేఎన్‌టీయూ హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్ గోవర్ధన్, బల్గేరియాకు చెందిన ఆచార్య రొమియానా కొంచవా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సాంకేతికతలో పురోగతి ద్వారా కొత్త పరిశోధనలకు ఊపందుకున్నాయని, ఇందులో కృత్రిమమేథ, మెషీన్ టెర్నింగ్‌లదే సింహభాగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఎంఆర్‌టీసీ అచార్య సృజన్‌రాజు, వీజేఐఎం అచార్య భరత్‌భూషణ్ సింగ్, డాక్టర్ సీడీ నాయుడు, సంచాలకులు ఆచార్య చెన్నకేశవనాయుడు ప్రసంగించారు. ఈ సదస్సులో 70 దేశాలకు చెందిన 938 పరిశోధనాపత్రాలు సమర్పించగా వాటిలో అత్యుత్తమంగా నిలిచిన 57 పత్రాలను స్వీకరించినట్లు నిర్వాహకలు తెలిపారు. ఈ సదస్సుకు కన్వీనర్‌గా డాక్టర్ బ్రహ్మనందరెడ్డి వ్యవహరించగా సీఎస్ఇ విభాగం అధ్యాపకులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీ'రింగ్' నిధుల పక్కదారి!

తాత్కాలికంగానే గణేష్ నిమజ్జనోత్సవాల ఏర్పాట్లు


వెన్నలగడ్డ చెరువు వద్ద మట్టి రోడ్డు పరిస్థితి ఇదీ...

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ అధికారులు గత కొన్నేళ్లుగా 'తాత్కాలిక'పనులపైనే గణేష్ నిమజ్జనోత్సవాల ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. శాశ్వత పరిష్కారానికి మార్గాలు అన్వేషించాల్సిన అధికారులు కేవలం తూతూ మంత్రంగా చేపట్టే పనులపైన దృష్టి సారించడం అనుమానాలకు తావు ఇస్తోంది. ఈ పనులు చేపట్టే ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో జతకట్టి 'నిధులు'పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గత 12 ఏళ్లుగా ఇక్కడ వివిధ చెరువుల వద్ద తాత్కాలిక పనుల పేరిట కోట్లాది రూపాయలు వెచ్చించారు. కానీ, వాటికి శాశ్వత పరిష్కారం ఇవ్వకపోవడం గమనార్హం. ప్రతి గణేష్ ఉత్సవాలకు కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో ఇది ఒక తంతుగా మారింది.

ఇది ఇంజనీ'రింగ్' పరిస్థితి..

జంట సర్కిళ్ల పరిధిలో జీడిమెట్ల వెన్నెలగడ్డ ఎన్నా చెరువుతోపాటు గాజులరామారం పరికి చెరువు, సూరారం లింగం చెరువులో ప్రతి ఏడాది వినాయక నిమజ్జనం చేస్తుంటారు. ఇందులో భాగంగా చెరువు వద్ద ఏర్పాట్ల కోసం 2023లో 27. 50 లక్షలు ఖర్చు చేయగా, తాజాగా మరోసారి తాత్కాలిక పనులకు ఇంజనీ'రింగ్' అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తుండటం గమనార్హం. గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న నిమజ్జన ఏర్పాట్ల కోసం వీరు ఖర్చు చేసిన నిధులు రూ.1.39 కోట్లు కావడం విశేషం. ఈ నిధులను ఒకేసారి వెచ్చిస్తే శాశ్వత పరిష్కారం లభించేది. కానీ, తాత్కాలిక పనుల పేరిట నిమజ్జనం జరిగే ప్రాంతంలో రాయి పొడర్‌తోపాటు చిప్స్ వేసి నిధులు బొక్కుతున్నారన్న ప్రధాన విమర్శ ఉంది. తమకు అనుకూలంగా ఉన్న కాంట్రాక్టర్లకు వీటిని అప్పగించి తెరచాటు బాగోతాన్ని ఇంజనీరింగ్ అధికారులు నడుపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పైన పేర్కొన్న మూడు నిమజ్జన ప్రాంతాల్లో శాశ్వత పరిష్కారాన్ని చూపాలని స్థానికులు కోరుతున్నారు.

నెల రోజుల ముందే నుండి హడావిడి..

వినాయక నిమజ్జన రహదారుల మరమ్మత్తులకు ఇంజనీరింగ్ అధికారులు జంట సర్కిల్స్ పరిధిలో ప్రత్యేక నిధులు కేటాయించి తాత్కాలిక పనులు చేపడుతూ వస్తున్నారు. కానీ పనుల్లో జాప్యం చోటుచేసుకుంటోంది. పండుగ ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు పనులు జరగకపోవడం గమనార్హం. ఇలా తాత్కాలిక పనులపైన దృష్టి సారించకుండా శాశ్వత ప్రతిపాదికన రోడ్లు, కొలనుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


కార్యక్రమంలో పాల్గొన్న జూపల్లి సత్యనారాయణ, విద్యార్థులు

కూకట్‌పల్లి: ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కూకట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ హాజరయ్యారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ మనోహర్ రెడ్డి, ఏఎంసీ ఖాదిర్, వార్డు ఎంటమాలజిస్ట్ నరేష్, ఎస్ఆర్‌పీ వినయ్‌కాంత్ రెడ్డి, శివ, సుజాత, యూబీడీ ప్రియాంక, ఆర్‌పీలు, ఎంటమాలజి సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఏ మెంబర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి



సుభాష్‌నగర్: వాహనాదారులు రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని జీడిమెట్ల ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ అన్నారు. గాజులరామారం చిత్తారమ్మ దేవి ఆలయం వద్ద ప్రధాన రోడ్డులో శుక్రవారం రాంగ్‌రూట్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్లో నడుపుతున్న 10 వాహనదారులు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వారిని స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇచ్చి జరిమానా విధించారు.